

హెలీప్యాడ్ ల్యాండింగ్ వద్ద అధికారులతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవ్‌తేజ

ముస్తాబవుతున్న పొన్నెకల్లు

- రేపు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్రస్థాయి అంబేద్కర్ జయంతి వేడుకలకు సిద్ధం
- మార్గదర్శి-బంగారు కుటుంబాలతో సీఎం ముఖాముఖీ
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



సిద్ధమవుతున్న సభా ప్రాంగణం



ఏర్పాట్లను పరిశీస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్

తాడికొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడులకు తాడికొండ నియోజకవర్గంలోని పొన్నెకల్లు గ్రామం ముస్తాబవుతుంది. ఈ వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకా నున్నారు. దీంతో గ్రామంలో అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామంలోని రెండు ఎస్సీ కాలనీల మధ్యలో ముఖ్యమంత్రి సభా వేదికను నిర్ణయించిన అధికారులు ఇప్పటికే పనులు చేపట్టారు. అంబేద్కర్ వేడుకలకు సంబంధించి నాలుగు రోజులుగా ప్రాంగణాన్ని సిద్ధం చేస్తున్నారు. ఈ వేడుకల్లో పీ-4 కార్యక్రమాన్ని నిర్వహించి మార్గదర్శి-బంగారు కుటుంబాలతో సీఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. ఇందుకు సంబంధించి కూడా అధికారులు ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయడానికి అధికారులు సిద్ధమయ్యారు. ఇప్పటికే హెలీప్యాడ్ పనులను పూర్తి చేశారు. అతిథితులకు, గ్రామస్తులకు భోజన ఏర్పాట్లకు ప్రత్యేకంగా టెంట్లను సిద్ధం చేస్తున్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలను అనంతరం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కూడా చంద్రబాబు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఆదివారం సాయంత్రానికి ఏర్పాట్లు పూర్తి అవుతాయని ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవ్‌తేజ శనివారం విలేకర్లకు తెలిపారు. శనివారం ఏర్పాట్లను ఆయన గుంటూరు ఆర్డీవో శ్రీనివాసరావుతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. శానిటేషన్, వాహనాల పార్కింగ్, బారీకేడింగ్ పనులు సజావుగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి, పీఆర్ ఎస్ఈ బ్రహ్మయ్య, డీపీవో నాగసాయి, ఆర్అండ్‌బీ డీఈ బీ.చిన్నయ్య, తహసీల్దార్ మెహర్ కుమార్, ఎంపీడీవో సమతావాణి, ఈవోపీఆర్‌డీ సాయిలీల, పంచాయతీ సెక్రటరి జానీ పాల్గొన్నారు.

- సీఎం సభా ప్రాంగణం, హెలీప్యాడ్, అంబేద్కర్ విగ్రహం వద్ద పనులను శనివారం ఎస్పీ సతీష్‌కుమార్ పరిశీలించారు. సీఎం భద్రత సిబ్బంది, స్థానిక పోలీసులకు ఆయన పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు.

కమనీయం.. చెన్నకేశవుడి కల్యాణం



కల్యాణ వేడుకలో ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి దంపతులు

మాచర్ల రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పల్నాడు ప్రజల కొంగుబంగారం శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి కల్యాణం శనివారం రాత్రి కమనీయంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేతంగా కొలువు తీరిన చెన్నుని కనులారా తిలకించిన భక్తులు భక్తిపారవశ్యంలో మునిగితేలారు. ఆలయ ప్రధాన అర్చకుడు కొండవీటి రాజగోపాలచార్యులు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య కల్యాణ ఘట్టం జరిగింది. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి, శోభారాణి దంపతులు పీటలపై కూర్చొని కల్యాణోత్సవాన్ని జరిపించారు. స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. కల్యాణోత్సవానికి ముందు శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి గ్రామోత్సవం జరిగింది. పాతబజారులోని లక్ష్మీదేవి మిద్దెల సమీపంలో ఎదురుకోల జరిపారు. కోలాట ప్రదర్శనలో మహిళలు పాల్గొన్నారు. ఈవో పూర్ణచంద్రరావు, ఉత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు కొమెర అనంతరాములు, గాజుల వెంకటఅనంతగణేష్, మున్నా రాంబాబుయాదవ్, బాలబ్రహ్మం, కంభంపాటి చంటి, అన్వర్‌బాషా, బుల్‌రెడ్డి, ఉప్పుతోళ్ల ఆంజనేయులు కల్యాణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఇంటర్‌లో.. 12వ స్థానం

- గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు
- సీనియర్లు 82, జూనియర్లు 65 శాతం ఉత్తీర్ణత

నరసరావుపేట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ పరీక్షా ఫలితాల్లో జిల్లా 12వ స్థానంలో నిలిచింది. జిల్లా విద్యార్థులు గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధించారు. గత ఏడాది జిల్లా 14వ స్థానంలో నిలవగా ఈ ఏడాది రెండు శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించడంతో 12వ స్థానంలో నిలిచింది. సీనియర్ ఇంటర్ పరీక్షలకు 12,622 మంది విద్యార్థులు హాజరు కాగా 10,301 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత శాతం 82గా నమో దైంది. గత ఏడాది 73 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా ఈ ఏ డాది 9 శాతం అధి కంగా నమోదైంది. జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో జిల్లా 13వ స్థానంలో నిలిచింది. 16,120 మంది విద్యార్థులు పరీక్షలకు హా జరు కాగా 10,495 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీ ర్ణత శాతం 65గా నమోదైంది.

ప్రభుత్వ కళాశాలల్లో 71 శాతం..

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యా ర్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 724 మంది విద్యార్థులు హాజరుకాగా 514 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణత 71 శాతం నమోదైంది. కాగా ప్రభుత్వ కళాశాలల విభాగంలో జిల్లా 9వ స్థానంలో నిలిచింది. 870 మంది విద్యార్థులు ప్రథమ సంవత్సరం పరీక్షలకు హాజరు కాగా 348 మంది ఉత్తీర్ణులు కాగా 40 శాతం నమోదైంది. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో నరసరావుపేట విట్ కళాశాల విద్యార్థి డీ అభిషేక్ 467 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచాడు. ప్రభుత్వ కళా శాలల్లో దుర్గి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎంఐ శ్రీమణికంఠ బైపీసీలో 970 మార్కులు సాధించాడు. జూనియర్ ఇంటర్‌లో మాచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి డీ పవన్ కల్యాణ్ ఎంపీసీలో 454 మార్కులు సాధించాడు.

మెరిసిన శరణ్య



తేలప్రోలు శరణ్య

నరసరావుపేట రూరల్: సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో పట్టణానికి చెందిన తేలప్రోలు శరణ్య 991 మార్కులతో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. జూనియర్ ఇంటర్‌లో 461 మార్కులు సాధించింది. ఉపాధ్యాయుడిగా పని చేస్తూ తండ్రి వెంకట్రావు కరోనా సమయం లో మృతి చెందగా తల్లి కుటుంబాన్ని పోషిస్తుంది. పెన్షన్ డబ్బులతో కుటుంబాన్ని ముందుకు నడిపిస్తున్న కష్టాన్ని గుర్తిం చిన శరణ్య ఎంతో కష్టపడి చదువుకుంటున్నట్లు తల్లి చెప్తుంది. జేఈఈ మెయిన్స్‌లో 95 శాతం పర్సంటైల్ సాధించిన శరణ్య ఐఐటీల్లో చదవాలన్నదే తన లక్ష్యమని చెప్పారు.

జల్లయ్య హత్య కేసులో ముగ్గురి అరెస్టు

దుర్గి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగమహేశ్వరపాడుకు చెందిన టీడీపీ నేత కంచర్ల జల్లయ్య హత్య కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. జల్లయ్యను 2022 జూన్ 6న వైసీపీ నేతలు కాపు కాచి హత్య చేశారు. ఇందుకు సంబంధించి 17 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో అంగిరేకుల నారాయణ, నాగం సిద్ధయ్య, నాగం యలమందలను దుర్గి పోలీసులు శుక్రవారం నరసరావుపేటలో అరెస్టు చేశారు. వీరిని శనివారం మాచర్లలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచారు. న్యాయమూర్తి శ్రీనివాసకల్యాణ్ ముగ్గురికి 14 రోజులపాటు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ సుధీర్‌కుమార్ తెలిపారు. నిందితులను గురజాల సబ్‌జైల్‌కు తరలించినట్లు చెప్పారు.

మండిన రెంటచింతల

- 44.1 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రత

రెంటచింతల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మంటచింతలగా పేరుగాంచిన రెంటచింతలలో శనివారం భానుడు భగ్గుమన్నాడు. తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక ఉష్ణోగ్రతకు నిలయంగా ఉన్న రెంటచింతలలో శనివారం 44.1 డిగ్రీల పగటి ఉష్ణోగ్రత నమోదైంది. ఈ వేసవిలో ఇదే అత్యధికగా నమోదైంది. ఉదయం 9 గంటల నుంచే సూర్యుడు సుర్రుమంటూ చెలరేగిపోయాడు. దీంతో ప్రజలు బయటకు రావాలంటే జంకారు. ఈ ఏడాది ఎండ తీవ్రత సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. వారి హెచ్చరికలను నిజం చేస్తూ ఏప్రిల్ రెండో వారంలోనే భానుడు భగభగమంటూ మండిపోయారు. ఎండతో పాటు వడగాలులు కూడా ప్రారంభమవడంతో ప్రజలు అల్లాడిపోయారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో వడదెబ్బ నుంచి రక్షణ పొందడానికి ఎక్కువగా మంచినీటిని తాగాలని, కాటన్ దుస్తులను ధరించాలని, ఎండ నుంచి రక్షణకు టోపీలను పెట్టుకోవాలని పీహెచ్‌సీ డాక్టర్ ఎన్.కృష్ణారెడ్డి సూచించారు.

గోవుల మృతిపై రాజకీయాలా...?

శిల్పారామం చైర్మన్ మంజులారెడ్డి



రెంటచింతల,ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : తిరుపతిలోని ఎస్వీ గోశాలలో 100కు పైగా ఆవులు మృతి చెందాయంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ రాజకీయం చేయడం దారుణమని శిల్పారామం చైర్మన్ చేరెడ్డి మంజులారెడ్డి అన్నారు. శనివారం రెంటాల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో మనుషులకే రక్షణ లేకుండా పోయిందని మాస్కులు అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్ మృతి చెందడానికి కారణమయ్యారని దుయ్యబట్టారు. తిరుమల శ్రీ వేంకటేశ్వరునితో రాజకీయాలు చేయడమంటే తమ పతనాన్ని తామే కొని తెచ్చుకుంటున్నారని అసత్య ప్రచారాలు చేయవద్దని హితవు పలికారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్నే కల్తీ చేసిన వ్యక్తులు ఇలాంటి ఆరోపణలు చేయడం నీచ సంస్కృతికి నిదర్శమని మండిపడ్డారు. తప్పు చేసిన వారిని శ్రీ వేంకటేశ్వరుడు వదిలి పెట్టరని వాస్తవాలు చర్చించేందుకు భూమన కరుణాకర్‌రెడ్డి ముందుకు రావాలని సవాల్ విసిరారు.పవిత్రమైన తిరుపతికి కరుణాకర్‌రెడ్డి అరిష్టంలా తయారయ్యారని దుయ్యబట్టారు. ఈమె వెంట పలువురు టీడీపీ నేతలున్నారు.

గురువుల మార్గనిర్దేశంతోనే ఉన్నతి

● పౌర సన్మానంలో కాకినాడ జేఎన్‌టీయూ వీసీ ● శివరామకృష్ణ ప్రసాద్‌కు ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సత్కారం

అమృతలూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఎంతో మంది గురువులు నేర్పిన క్రమశిక్షణ, వారు అందించిన బోధన తన ఉన్నతికి దోహదపడ్డాయని కాకినాడ జేఎన్‌టీయూ వైస్ ఛాన్సలర్ చెరుకూరి శివరామకృష్ణ ప్రసాద్ చెప్పారు. ఇటీవల వైస్ చాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయనను శనివారం తాను చదువుకున్న స్కూల్‌లో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పౌర సన్మానం చేశారు. ప్రధాన రహదారి నుంచి శివరామకృష్ణ, పద్మావతి దంపతులకు మేళతాళాలతో రెడ్‌కార్పెట్ స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయుడు కె.నిరీక్షణరావు అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ తల్లిదండ్రులు, బంధువుల ప్రభావం తనపై ఉందని, ఎక్కడ క్రమశిక్షణ వీడకుండా ఈ స్థాయికి చేరానన్నారు. విద్యార్థులంతా పట్టుదల, ప్రణాళికతో ముందుకు వెళ్లి జీవితంలో అగ్రస్థానం చేరాలని చెప్పారు. విద్యార్థి దశలో కాలాన్ని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకుంటే మంచి ఫలితం ఉంటుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే నైపుణ్యాలను ప్రతి ఒక్కరూ పాటించాల్సి ఉందన్నారు. ఆయన తల్లిదండ్రులు వెంకటసుబ్బమ్మలకు ఈ సందర్భంగా పాదపూజ చేశారు. గ్రామస్తులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు 1978-79 బ్యాచ్ విద్యార్థులు శివరామకృష్ణప్రసాద్, పద్మావతి దంపతులకు గజమాల వేసి పట్టువస్త్రాలు సమర్పించి ఘనంగా సత్కరించారు. ఎంపీపీ రావర్ల నరేంద్రకుమార్, ఎంటీసీసీ వల్లికారాణి, మదనమోహనరావు, వెంకటరత్నం, వినయ్ ప్రసంగించారు హైస్కూల్ ఉపాధ్యాయులు పర్యవేక్షించారు.



వీసీ శివరామకృష్ణ ప్రసాద్, పద్మావతి దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

శ్రీకృష్ణదేవరాయులుపై విమర్శలు చేస్తే ఊరుకోం

పిన్నెల్లిపై విరుచుకుపడ్డ ఎమ్మెల్యే జూలకంటి

మాచర్లటౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సుద్దపూస మాటలు ఆపు పిన్నెల్లి అంటూ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి విరుచుకుపడ్డారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి కాముకుడైన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలను అత్యంత అవినీతిపరుడు అని కబ్జాకోరైన రామకృష్ణారెడ్డి అనడం విడ్డూరంగా ఉందన్నారు. పల్నాడు అభివృద్ధికి ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి అహర్నిశలు పాటుపడుతుంటే ఆయనపై విషప్రచారం చేస్తూ బురద రాజకీయాలకు తెరతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుపై విమర్శలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. జెర్రివాగు జలాలను రైతులకు ఇవ్వకుండా దగా చేసి స్వగ్రామమైన కండ్లకుంటలో నీటి వ్యాపారం చేసే నీవా శ్రీకృష్ణదేవరాయలును విమర్శించేది అని ప్రశ్నించారు. వరికపూడిశెల పూర్తి చేయకుంటే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న నీవు సిగ్గు లేకుండా ఏ మొహం పెట్టుకుని రాజకీయం చేస్తున్నావని మండిపడ్డారు. మాచర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి విద్వేషాలు రెచ్చగొట్టేలా రాజకీయాలు చేస్తున్నారని జూలకంటి అన్నారు. అనేక కేసులు, అవినీతి ఆరోపణలు ఎదు ర్కొంటున్న పిన్నెల్లి మాటలు విని రెచ్చిపోతే ఆయనతోపాటు నాయకులు సైతం జైలు పాలు కాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, బీసీ జిల్లా అధ్యక్షుడు మున్నా రాంబాబు, బూసా వేణు, వాసు, కొమెర శివ పాల్గొన్నారు.

అమరేశ్వరాలయం సహాయ కమిషనర్‌గా రేఖ



అమరావతి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాలచాముండికా సమేత అమరేశ్వరాలయం సహాయ కమి షనర్‌గా కర్రెద్దుల రేఖ శనివారం ఉదయం బాధ్యతలు స్వీకరిం చారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల ప్రకారం రేఖ అమరేశ్వరాలయ సహాయ కమిషనర్‌గా నియమించబడింది. గతం లో ఇన్‌చార్జిగా పనిచేసిన పీ సునీల్‌కుమార్ తన మాతృసంస్థ అయిన దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరులోని మహం కాళీ అమ్మవారి ఆలయంలో ఈవోగా విధులు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన రేఖకు ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

వైభవంగా చెన్నకేశవస్వామి కల్యాణం

కారంపూడి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కారంపూడిలో శనివారం శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి వేర్వేరు వాహనాలపై ఉంచి ఎదురుకోల ఉత్సవం జరిపారు. బ్రహ్మనాయుడు ఆయుధమైన నృసింహకుంతాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. ఆలయ ప్రధాన అర్చకుడు కొమండూరి సత్యనారాయణాచార్యులు మంగళసూత్రధారణ, ముత్యాల తలంబ్రాలు ఘట్టాలను నిర్వహించారు.



శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి

గుంటూరు నుంచి నడిచి వచ్చి

టీటీడీ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి విరాళం



టీటీడీ చైర్మన్‌కు డీడీ అందజేస్తున్న శ్రీనివాసరావు

తిరుమల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి అన్నప్రసాదం ట్రస్టుకు శనివారం రూ.కోటి విరాళంగా అందింది. విశాఖకు చెందిన మైత్రీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ మైనింగ్ కంపెనీ చైర్మన్ శ్రీనివాసరావు గుంటూరు నుంచి 12 రోజుల పాటు పాదయాత్రగా తిరుమలకు వచ్చి ఈ విరాళాన్ని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు శనివారం అందజేశారు.

దర్శకుల సృష్టి కోటప్పకొండ చిత్రం

◆ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట కల్చరల్, ఏప్రియల్ 12 (ఆంధ్రజ్యోతి). దర్శకుల సృష్టి కోటప్పకొండ చిత్రమని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శనివారం రాత్రి స్థానిక భువనచంద్ర టౌన్‌హాల్‌లో జరిగిన సినిమా ఓటీటీ సక్సెస్ మీట్‌లో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కోటప్పకొండ స్థల పురాణాన్ని దృశ్య రూపంగా చిత్రీకరించిన దర్శకులను అభినందించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 25 లక్షల మంది వీక్షించడం రికార్డుగా పేర్కొన్నారు. సినీ దర్శకులు మా ఏపీ వ్యవస్థాపకులు దిలీప్ రాజా మాట్లాడుతూ తన దగ్గర శిక్షణ పొందిన తన శిష్యులు తొలి ప్రయత్నంగా నిర్మించిన ఈ చిత్రాన్ని 25 లక్షల మంది వీక్షించడం తనకు గర్వకారణమన్నారు. దీని వెనుక నటీనటులు, సాంకేతిక నిపుణుల కృషి ఎంతైనా ఉందన్నారు. తొలుత ఎమ్మెల్యే యూనిట్ బృందాన్ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దర్శకులు నరేష్ దోనే, మణివరన్, కోఆర్డినేటర్ రజియా, కాస్ట్యూమ్ డిజైనర్ పట్నాల పార్వతి, నటులు ఈదర అమర్‌నాథ్, నిర్మాత రావూరి సురేష్ బాబు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ చైతన్య ప్రభంజనం

గుంటూరు (విద్య) ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ బోర్డు ప్రకటించిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు సత్తా చాటారని ఎగ్జిక్యూటివ్ ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎం వినూత్న 467, ఎస్.కె బుష్రా అంజుమ్, ఎస్.కె గౌస్ ఆజాం, కే శరణ్య కే శ్రీ నిధి పీ సౌమ్య తదితరులు 466 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 465 మార్కులకు పైగా 37 మంది 464 మార్కులకు పైగా 70 మంది, 460 మార్కులు పైగా 838 మంది, 450 పైగా మార్కులతో 2357 మంది, 400 పైగా మార్కులతో 5219 మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ విభాగంలో ఏ రమ్య, ఏ గాయత్రి, ఆర్ గీతిక, టీ లీలాభవాని, సాయి వాసంతి, ఎం సుప్రజా, వి సంధ్య ,ఎస్.కె నఫీసా ,ఎం రత్నశ్రీ, ఆర్ తేజస్విని తదితరులు 435 మార్కులు సాధించారు. బైపీసీలో 430పైగా 154 మంది, 420 మార్కులకు పైగా 222మంది, 400 మార్కులకు పైగా పైగా 557 మం ది సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో టీ శరణ్య 991 మార్కులు ఆర్ చంద్రశేఖర్ 990, ఎం బాలాజీ, కే ప్రేరణ 989 మార్కులు, కే ఉషారాణి 988, శ్రీవిద్య 987 మార్కులు సాధించారు. 980పైగా 471 మంది, 970పైగా మార్కులు 815 మంది, 950పైగా మార్కులు 1752 మంది, 900 పైగా మార్కులతో 3915 మంది సాధించారని ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ విశ్లేషించారు. విద్యార్థులను డీన్స్ కిషోర్‌కుమార్, చంద్రశేఖర్, సురేష్‌కృష్ణ, అసోసియేట్ డీన్ హరిబాబు తదితరులు అభినందించారు.



విద్యార్థులతో శ్రీచైతన్య ఏజీఎం ఈమని దుర్గాప్రసాద్ తదితరులు

శ్రీమేధ విద్యార్థుల ప్రతిభ

గుంటూరు(విద్య), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని చైర్మన్ అన్నా నందకిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ ఇంటర్ ఎంఈసీలో జీ వంశీప్రియ, సీహెచ్ తన్మయి 491, కృష్ణచైతన్య 490, వై యుక్తయువరాణి 489, ఎంఎల్‌వీఎన్ యశస్విని 489, వై తన్వీశ్రీ, ఎస్ మేఘన 488, సీఈసీలో కే సర్వంత్ సైనా 458 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంఈసీలో ఆర్ యోమిత, ఎన్‌వీ కౌశిక్‌సాయి 979, వీజే సాయిశ్రీయ 975, కే వైసిల్య 972 మార్కులు సాధించారని తెలిపారు. విద్యార్థులను కళాశాల కార్యదర్శి శ్రీలక్ష్మీ తదితరులు అభినందించారు.



విద్యార్థులతో శ్రీమేధ చైర్మన్ అన్నా నందకిషోర్

నారాయణ విజయభేరి

గుంటూరు(విద్య), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని డీజీఎం శ్రీనివాసులురెడ్డి, కోర్ డీన్ తార్నాక చంద్రశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470కి గానూ షేక్ కరిష్మా 466 మార్కులు సాధించారు. ఎండీ ఖయ్యూం, ఎస్‌వీ కార్తీక్, 465 మార్కులు సాధించారు. 464పైగా మార్కులు 42 మంది, 463 మార్కులకుపైగా 82 మంది, 462 మార్కులకుపైగా 111 మంది సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో సీహెచ్ మహాలక్ష్మీ, ఎస్ తహసిన్, సీ సైమా 435 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో 990పైగా ఒకరు, 989 మార్కులకుపైగా నలుగురు, 988పైన మార్కులు 5 మంది, సాధించారు. విద్యార్థులను డీన్లు వల్లభరావు, కోటేశ్వరరావు, మురళి, సుభానీ, ఏజీఎంలు హనుమంతరావు, రాజు, రామకృష్ణ రామారావు, ఆయా బ్రాంల ప్రిన్సిపాల్స్ వేద, రమాదేవి, సిహెచ్ శ్రీనివాస్ రవికాంత్, సురేష్, ఉపవాస్, జానీ, బాలకృష్ణ పవన్ తదితరులు అభినందించారు.



విద్యార్థులతో నారాయణ డీజీఎం శ్రీనివాసరెడ్డి తదితరులు

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.40 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	130, 139, 150
చికెన్ విత్ స్కిన్(కిలో)	248.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	258.00

సైబరు నేరగాళ్ల వలలో చిక్కుకున్న వ్యాపారి

కారంపూడి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని గాంధీబొమ్మ సెంటర్‌కు చెందిన ఓ వ్యాపారి సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకున్నాడు. నాలుగు రోజుల క్రితం వ్యాపారికి ఓ వ్యక్తి ఫోన్ చేసి మేం బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాం.. ఓటీపీ నంబరు చెప్పాలని కోరాడు. దీంతో ఆ వ్యాపారి తన మొబైల్‌కు వచ్చిన ఓటీపీ నంబరును చెప్పారు. తరువాత ఆ వ్యాపారి తన బ్యాంకు ఖాతాను తనిఖీ చేయగా మూడు సార్లుగా మొత్తం రూ. 50 వేలు నగదు తన ఖాతా నుంచి మాయం అయినట్లు గుర్తించాడు. దీనిపై సంబంధిత బ్యాంకులో ఫిర్యాదు చేశాడు.







మాచర్ల : ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి, శోభారాణి దంపతులు



వెల్దుర్తి: ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి

వైభవంగా ఆవుదేవర తిరునాళ్ల

● పాల్గొన్న ఎమ్మెల్యే బ్రహ్మనందరెడ్డి

కారంపూడి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మిరియాలలో శనివారం ఆవుదేవర తిరునాళ్లను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ తిరునాళ్లలో మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని ఆవు దేవరను దర్శించుకొని ప్రత్యేకపూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోమాతకు దేవాలయం నిర్మించి తిరునాళ్ల జరపడం రాష్ట్రంలోని మిరియాలలో మాత్రమే జరుగుతుందన్నారు. రెండేళ్లకో మారు తిరునాళ్ల నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో రాజబోయిన మధుసూదన్‌యాదవ్, పంగా శ్రీను, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

రామప్ప దేవాలయంలో ఎమ్మెల్యే జూలకంటి విశేష పూజలు

మాచర్ల రూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని జమ్మలమడక రోడ్డులో వేంచేసియున్న శ్రీగంగా పార్వతివర్ధిని సమేత చింతల రామలింగేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, శోభారాణి దంపతులు విశేషపూజలు జరిపారు. జూలకంటి దంపతులకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పార్వతిదేవికి పట్టువస్త్రాలు, బంగారుగొలుసుతో కూడిన మంగళసూత్రాలను సమర్పించి మొక్కుబడులు చెల్లించారు. యాగశాలలో శ్రీలక్ష్మి గణపతి, గాయత్రి హోమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులను వేదపండితులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో...

వెల్దుర్తి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంగలకుంటలో కొలువై ఉన్న శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు పాడిపంటలతో సుభిక్షంగా ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్య

సాగర్ ప్రాజెక్ట్ నీటి సమాచారం

విజయపురిసౌత్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నీటి మట్టం శనివారం నాటికి 515.20 అడుగులు ఉంది. ఇది 140.66 టీఎంసీలకు సమానం. ఎస్‌ఎల్‌బీసీ ద్వారా 1800, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 1800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

రేపు గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ సమావేశం

మాచర్లటౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): గుంటూరులోని జడ్పీ కార్యాలయంలో ఈనెల 14వ తేదీన గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశం నిర్వహించనున్నట్లు సంఘ జిల్లా అధ్యక్షుడు ఆరుమళ్ల నాగేశ్వరరావు శనివారం తెలిపారు. వీఆర్వోల సమస్యలు, పదోన్నతులపై సమావేశంలో చర్చించనున్నట్లు నాగేశ్వరరావు తెలిపారు. ఆయన వెంట కార్యదర్శి రఘునాద్‌బాబు ఉన్నారు.

వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి

● సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు

మాచర్లటౌన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వక్ఫ్‌బోర్డు చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు అన్నారు. శనివారం పట్టణంలోని సీపీఐ కొమెర వీరాస్వామి భవన్‌లో జరిగిన ఏరియా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఏకం కావాలన్నారు. మోదీ ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. అనంతరం వక్ఫ్‌బోర్డు చట్టసవరణ బిల్లులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి, మిద్దెపోగు బాబురావు, కేతావత్ రంగనాయకులు, కాలా శివయ్య, షేక్ సైదా, నర్రా రంగస్వామి, సీహెచ్ రామయోగి, ఎం లక్ష్మయ్య, చిట్టిప్రోలు అమరేశ్వరరావు, వేముల గంటారావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా నాగరాజు

దుర్గి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షునిగా యండూరి నాగరాజు శనివారం నియమితులయ్యారు. కందుకూరి రమేష్, కొండవీటి అశోక్, గాడిపర్తి శ్రీనివాసరావులు నాగరాజును అభినందించారు.





కళల పూర్వవైభవానికి సీఎం శ్రీకారం

- తెలుగు నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ
- ప్రారంభమైన కొండవీటి కళాపరిషత్ నాటికల పోటీలు

యడ్లపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన తరువాత రాష్ట్రంలో కళలకు, కళారంగానికి పూర్వవైభవం ప్రారంభమైందని, కళలపై ఆయన చూపిస్తున్న నిబద్ధత, ప్రభుత్వ స్థాయిలో తీసుకుంటున్న చర్యలు ఈ రంగానికి కొత్త శ్వాసను అందిస్తున్నదని తెలుగు నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ అన్నారు. యడ్లపాడు మండలం లింగారావుపాలెం కొండవీటి కళాపరిషత్ జాతీయ స్థాయి ఆహ్వాన నాటికల పోటీలు శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన గోపాలకృష్ణ జ్యోతి వెలిగించగా మరో అతిథి పీపుల్స్ డ్రామా, పుడమి ఫైన్స్‌ల డైరెక్టర్ ముత్తవరపు అరుణకుమారిలు నటరాజ పూజచేసి తొలిరోజు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ముఖ్యమంత్రిని కళాకారులు దీనాతిదీనంగా వేడుకున్నా కళల ప్రోత్సాహకానికి, కళాకారుల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా విదిల్చలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే 80మంది కళాకారులకు కళారత్న అవార్డులు అందజేయడం గొప్ప ఘట్టమని అంతేగాకుండా ఉగాది పురస్కారాలు అందజేశారని, అలాగే ఈ నెల 16న కందుకూరి పురస్కారాలను కూడా అత్యంత ఘనంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. జిల్లా స్థాయిలో 130మందికి రూ.లక్ష బహుమతితో అవార్డులు అందించనుండడం ఒక చారిత్రక ఘట్టం కానుందన్నారు. ఖర్చులు భరిస్తూ నాటిక పోటీలు నిర్వహిస్తున్న కళా పరిషత్‌లకు, సమాజాలకు అవసమైన మౌళిక సదుపాయాలు, ప్రభుత్వ మద్దతు లభించేలా ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించి తెలుగు నాటక అకాడ మీ ద్వారా సాంస్కృతిక శాఖా మంత్రి దృష్టికి తీసుకెళతామని. త్వరలోనే నాటక సమాజాల వారితో సమావేశం నిర్వహించి వారి సూచనలు, సలహాలతో ముందుకు వెళతామన్నారు. పరిషత్ అధ్య క్షులు కట్టా శ్రీహరిరావు అధ్య క్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులుగా పఠాన్ సుభాని, జక్కుల సుధాకర్, దండా వీరాంజనేయులు, బుద్దాల వెంకటరామారావు, జవ్వాది దాసరధి శ్రీనివాస్, ఆలోకం అమరలింగస్వామి, పరిషత్ ఉపా ధ్యక్షులు తోకల సాంబశివరావు, కార్యదర్శి మండెపూడి శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం మహాకవి కాళిదాసు కళాప్రాంగణంలో మూడు నాటికలను ప్రదర్శితం అయ్యాయి.



నాటిక పోటీలను ప్రారంభిస్తున్న గుమ్మడి గోపాలకృష్ణ, అరుణకుమారి

బంధం బలపడితే ఏర్పడేదే 'దేవరాగం'

బంధం మనిషి నుంచి మరో మనిషికి జన్మనిచ్చిన కణబంధం. ఇది తల్లిదండ్రులకు, సంతానానికి పరిమితం. ఆ బంధం విచ్ఛిన్నమైతే తల్లిదండ్రులకు శాపం అవుతుందని, విడవకుండా కంటికి రెప్పలా కనిపెట్టుకుని ఉంటే ఆ వృద్ధాప్యమే ఆ తల్లిదండ్రులకి మధురమైన మలిదశలోని బాల్యం అవుతుందని తెలిపేదే 'దేవరాగం' నాటిక రక్తసంబంధాలు, పేగుబంధాలు, అనుబంధాలు గురించి ఎంతో అద్భుతంగా వివరించిన ఈ నాటికను సౌజన్య కళాస్రవంతి, ఉత్తరాంధ్ర వారు ప్రదర్శించిన ఈ నాటికను సలీం రచించగా కేకేఎల్ స్వామి దర్శకత్వం వహించారు.

రెండవ ప్రదర్శనగా ఉషోదయ కళానికేతన్ కత్రపాడు వారి 'కిడ్నాప్', తృతీయ ప్రదర్శనగా అమరావతి ఆర్ట్స్ గుంటూరువారి 'చిగురుమేఘం' నాటికలు ప్రదర్శితమయ్యాయి.

శ్రీశైలంలో కల్యాణ మండపం నిర్మాణం

● ప్రారంభించిన జస్టిస్ లావు నాగేశ్వరరావు



కల్యాణ మండపం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ లావు నాగేశ్వరరావు

చిలకలూరిపేట ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పారిశ్రామికవేత్త దండా బ్రహ్మనందం శ్రీశైలం కాకతీయ కమ్మసత్రం ఆవరణలో సుమారు రూ2 కోట్ల వ్యయంతో నిర్మించిన కల్యాణ మండపాన్ని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బు సంపాదించడం ముఖ్యం కాదని, సమాజ హితం కోసం, తోటి వారికి సాయం చేసేందుకు డబ్బు ఖర్చు చేసే గుణం అలవర్చుకోవాలని సూచించారు. దండా బ్రహ్మనందం ఆ కోవలోకి వస్తారని చెప్పారు. కులమేదైనా పేదలు, మధ్యతరగతి కుటుంబాల వారు తక్కువ ఖర్చుతో వివాహాలు చేసుకోడానికి కల్యాణ మండపంలో అవకాశం కల్పించ పూనుకోవడం అభినందనీయమన్నారు. కుల భేదం లేకుండా వేలాదిమంది భక్తులకు శ్రీశైలంలో నిత్యం భోజన సౌకర్యం కల్పిస్తున్న సత్రం కమిటీని ఆయన అభినందించారు. దండా బ్రహ్మనందం, లక్ష్మీరాజ్యం దంపతులను లావు నాగేశ్వర రావు ఘనంగా సత్కరించారు. అతిథులుగా విజయవాడ సిద్దార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరా వు, హైదరాబాదు కాకతీయ విద్యా ట్రస్టు అధ్యక్షుడు బొల్లినేని కృష్ణయ్య పాల్గొన్నారు. కమిటీ అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావు(చిలకలూరిపేట) అధ్యక్షత వహించగా, కార్యదర్శి తుమ్మల రమేష్ చంద్రబోస్ (హైదరాబాదు), కోశాధికారి ముత్తినేని వెంకటేశ్వ ర్లు(వినుకొండ) పాల్గొన్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాలకు చెందిన పలువురు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు హోమియోపతి వైద్యుల రాష్ట్ర సదస్సు

గుంటూరు మెడికల్, ఏప్రిల్ 12 (ఆంధ్ర జ్యోతి): ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమి యోపతి ఫిజీషియన్స్ (ఐఐహెచ్‌పీ) రాష్ట్ర శాఖ 28వ వార్షిక సదస్సు ఆదివారం గుంటూరులో జరుగుతుందని సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పంచుమర్తి సంగమేశ్వర రావు తెలిపారు. శనివారం గుంటూరులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతి రోడ్‌లోని హిందూ ఫార్మసీ కళాశాలలో ఆదివారం ఉదయం 9 గంటలకు ఐఐహెచ్‌పీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కేఎస్ఎస్ శివమూర్తి ప్రారంభిస్తారని సంగమేశ్వరరావు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 250 మంది హోమియోపతి వైద్యులు ఈ సదస్సులో పాల్గొంటారని ఆయన వివరించారు. సైంటిఫిక్ సెషన్‌లో చిన్నపిల్లల్లో ఆటిజం వ్యాధి చికిత్సల్లో హోమియోపతి వైద్యం పాత్ర అనే అంశంపై ముంబయ్‌కి చెందిన డాక్టర్ సమీర్ చౌకర్ ప్రసంగిస్తారన్నారు. సదస్సులో భాగంగా హోమియో వైద్యశాస్త్ర పితామహుడు డాక్టర్ హనిమన్ 270వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తామని డాక్టర్ సంగమేశ్వరరావు తెలిపారు. సదస్సు ముగింపు సందర్భంగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజీషియన్స్ రాష్ట్ర, జిల్లా శాఖలకు నూతన కార్యవర్గ ఎన్నికలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. సమావేశంలో వార్షిక సదస్సుకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సైంటిఫిక్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎండీవీ రమణరావు, సంఘం జిల్లా కార్యదర్శి డాక్టర్ కోదండరామిరెడ్డి, కోశాధికారి డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ పంచుమర్తి కల్పన తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సంగమేశ్వరరావు, రమణరావు తదితరులు

గుంటూరు మీదగా విశాఖపట్టణం, కర్నూలు సిటీ ప్రత్యేక రైళ్లు

గుంటూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వేసవి సెలవుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీ దగా విశాఖపట్టణం, కర్నూలు సిటీలకు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. నంబరు. 08545 విశాఖపట్టణం - కర్నూలు సిటీ ప్రత్యేక రైలు ఈ నెల 15వ తేదీ నుంచి మే 27వ తేదీ వరకు ప్రతీ మంగళవారం రాత్రి 7 గంటలకు బయలుదేరి అర్ధరాత్రి దాటాక 1.35కి గుంటూరు, 2.28కి నరసరావుపేట, 2.58కి వినుకొండ, బుధవారం ఉదయం 9.35కి కర్నూలు సిటీ చేరుకొంటుంది. నంబరు. 08546 కర్నూలు సిటీ - విశాఖపట్టణం ప్రత్యేక రైలు ఈ నెల 16 నుంచి మే 28 వరకు ప్రతీ బుధవారం సాయంత్రం 4.10కి బయలుదేరి రాత్రి 9.58కి వినుకొండ, 10.33కి నరసరావుపేట, 11.25కి గుంటూరు, గురువారం ఉదయం 8 గంటలకు విశాఖపట్టణం చేరుకుంటుందన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

వైభవంగా అంకమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ

రొంపిచర్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రొంపిచర్లలో అంకమ్మ తల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవాలు శనివారం వైభవంగా జరిగాయి. మూడు రోజుల నుంచి ఆలయ ఆవరణలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అంకమ్మ తల్లి, పోతురాజు ఆలయ శిఖర ప్రతిష్ఠ జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

రొంపిచర్లలో అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రసన్నాంజనేయ స్వామి తిరుణాళ్ల

రొంపిచర్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అలవాల, అచ్చయ్యపాలెం శివారు ఐన మృత్యుంజయపురం ప్రసన్నాంజనేయ స్వామి తిరుణాళ్ల మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామికి అర్చకులు మణికంఠశర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, నాగవల్లి దళార్చన పూజలను నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేశారు. అలవాల, అచ్చయ్యపాలెం, చిట్టిపోతులవారిపాలెం, తురుమెళ్ళ, సుబ్బయ్యపాలెం, వీరపట్నం, అన్నవరప్పాడు, కొనకంచి వారిపాలెం, గోగులపాడు గ్రామాల నుంచి భక్తులు ఆలయానికి విచ్చేశారు. మహిళలు పొంగళ్ళు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయ ఆవరణలో పలువురు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని, మజ్జిగ పంపిణీని చేశారు. కొనకంచివారిపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పొనుగోటి వెంకటరావు, సర్పంచ్ పొనుగోటి నాసరరావు కుటుంబ సభ్యులు స్వామి వారికి 54 వెండి ఆకులను బహూకరించారు. ఆలయానికి విద్యుత్ దీపాలంకరణ చేశారు.

గడ్డి వామి దగ్ధం

నాదెండ్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సాతులూరులో గడ్డి వామి శనివారం దగ్ధమైంది. నరసరావుపేట అగ్నిమాపకశాఖ అధికారి ఎంవీ సుబ్బారావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఈదర సాంబశివరావు పది ఎకరాల వరి గడ్డిని కొనుగోలు చేసి గ్రామానికి సమీపంలో వామిగా ఏర్పాటు చేశాడు. సాయంత్రం 5 గంటల సమయంలో ఒక్కసారిగా గడ్డి వామి నుంచి మంటలు చెలరేగాయి. ఈ విషయమై గ్రామస్థులు అగ్నిమాపకశాఖ వారికి సమాచారం అందించారు. గ్రామానికి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. ప్రమాదానికి కారణాలు తెలియదని అధికారి సుబ్బారావు వివరించారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

నాదెండ్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : కొద్ది రోజుల క్రితం ప్రమాదంలో గాయపడ్డ దోమ నాగమణి(31) అనే వివాహిత చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది. నాదెండ్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోనసీమ జిల్లా ముమ్మడివరం మండలం చింతవాణి గ్రామానికి చెందిన నాగమణి ఈనెల 7వ తేదీన స్కూటీపై ఒంగోలు వెళ్ళి మొక్కు తీర్చుకునేందుకు వెళ్లింది. 8వ తేదీన మంగళగిరిలో ఉన్న తన చెల్లెల వద్దకు వస్తుండగా నడుపుతున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఆమెను గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది.

కోడి పందేల శిబిరంపై దాడి

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేతముక్కల అగ్రహారంలో కోడి పందేల శిబిరంపై నరసరావుపేట రూరల్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో కోడిపందేలు ఆడుతున్న 18 మందిని, 19 మోటారుసైకిళ్ళు, సెల్‌ఫోన్‌లు, వారి నుంచి రూ.23,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్‌ఐ కిషోర్ తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ కిషోర్ తెలిపారు.

చిరుమామిళ్ళ ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నాదెండ్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చిరుమామిళ్ళ గ్రామంలో గల ఏపీ మోడల్ పాఠశాలకు చెందిన ఇంటర్ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు. సీనియర్ ఇంటర్‌లో 86 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 73 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో కే మేఘన బైపీసీలో అత్యధిక మార్కులు సాధించింది. జూనియర్ ఇంటర్‌లో 99 మంది హాజరు కాగా 71 మంది పాసయ్యారు. వీరిని గోల్కొండ గ్రూపు సంస్థల అధినేత నడికట్టు రామిరెడ్డి, ఎంఈవో కృష్ణారెడ్డి, ప్రిన్సిపాల్ ఝాన్సీ వాణిలు అభినందించారు. నాదెండ్లలో కేజీబీవీకి చెందిన జూనియర్ ఎంపీసీ విద్యార్థులు 32 మంది పరీక్షలకు హాజరు కాగా 21 మంది, సీనియర్ ఎంపీసీ విభాగంలో 23 మంది హాజరు కాగా 15 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రత్యేక అధికారి మాధవిలత పేర్కొన్నారు.

సుచరిత ఎడ్యుకేషనల్ సేవలు అభినందనీయం : ఎస్‌ఐ

శావల్యాపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సుచరిత ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీరామపబ్లిక్ స్కూల్ యాజమాన్యం మండల ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్‌ఐ లోకేశ్వరరావు అన్నారు. సుచరిత ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గుంటూరు - కర్నూలు జాతీయ రహదారి ప్రక్కన శావల్యాపురం సెంటర్లోని కనకదుర్గమ్మ దేవాలయం వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్‌ఐ శనివారం ప్రారంభించారు. టీడీపీ రాష్ట్ర మాజీ పరిశీలకులు ఎం హనుమంతరావు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు 16ఏళ్ళుగా 2నెలలపాటు తాగునీటిని, ప్రతి బుధవారం మజ్జిగను పంపిణీ చేస్తుందని తెలిపారు.

హిందూ శ్మశానవాటికకు వసతుల కల్పన

- రూ.7.09లక్షలు వితరణ చేసిన ఆడిటర్ నరసింహారావు
- శ్మశానంలో ఒనగూడిన సౌకర్యాలు



లింగారావుపాలెం హిందూ శ్మశానవాటిక



హరిశ్చంద్రుడి విగ్రహావిష్కరణలో పాల్గొన్న చార్టెర్డ్ అకౌంటెంట్, దాత నంబూరు నరసింహారావు, గ్రామస్థులు

యడ్లపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు మండలం లింగారావుపాలెంలో గల హిందూ శ్మశాన వాటిక కొత్తరూపు సంతరించుకుంది. నీటి సౌకర్యం లేకపోవడంతోపాటు, కంపచెట్లు పెరిగి అధ్వానంగా ఉన్న శ్మశాన వాటికను కొత్త హంగులతో తీర్చిదిద్దారు. శ్మశానవాటిక కాకుండా ఆధ్యాత్మిక కేంద్రమా అన్నట్లు తీర్చిదిద్దారు. గ్రామానికి చెందిన ఆడిటర్ నంబూరు నరసింహారావు శ్మశా నవాటిక అభివృద్ధికి సొంత నిధులు రూ.7.09 లక్షలు వితరణ చేశారు. ఆ నిధులతో శ్మశాన వాటిక ప్రాంగణంలో కర్మలు నిర్వహించుకునేందుకు వీలుగా రెండు గదులను నిర్మించడంతోపాటు పైపులైను, నీటిని నిల్వచేసేందుకు సంపును నిర్మించి నీటి సౌకర్యం కల్పించారు. అంతేగాకుండా శ్మశానవాటికకు వచ్చే వారిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించేలా శివుడు, సత్యహరిశ్చంద్రుడు విగ్రహాలను ఏర్పాటు చేశారు. శనివారం దాత నరసింహారావు కుటుంబసభ్యులు, గ్రామస్థులు విగ్రహాలను ఆవిష్కరించి నూతన గదులను ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు ఆలోకం పెదబ్బయ్య, కట్టా శ్రీహరిరావు, నం బూరు తులశయ్య, కృష్ణారావు, నాగేశ్వరరావు, తోకల రాఘవయ్య, మాబు సుభాని, తోకల శ్రీనివాసరావు, రాజేష్, సుబ్బారావు, శ్మశానవాటిక అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు

- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): తిరుమల పవిత్రతపై అసత్య ప్రచారాలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులను అరవిందబాబు చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించినటువంటి గోవుల సహజ మరణాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బతీసే విధంగా మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. గతంలో కూడా కలియుగ దైవం అయినటువంటి ఆదేవదేవుడు వేంకటేశ్వర స్వామిపై కూడా విమర్శలు చేసిన వ్యక్తి ఈ కరుణాకర్‌రెడ్డి అని అన్నారు, అది ఒక నల్లరాయి దానిపై చెప్పు విసిరితే ఏమవుతుందంటూ కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన మాట వాస్తవం కాదా అని అన్నారు. గోశాలలో 100 గోవులు మృత్యువాత పడ్డాయి అని తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేయటం ఎంతవరకు సమంజసం, సహజంగా గోవులు వృద్ధాప్యంతోను, లేదా డెలివరీ సమయంలో కొన్ని అనారోగ్యంతో చనిపోతూ ఉంటాయని దానిని ఆసరా చేసుకుని 100 గోవులు చనిపోయాయని తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. గోశాలలోని 2600 గోవులకు సంబంధించి ప్రతి వంద గోవులకు ఒక టీటీడీ పర్యవేక్షకుడు (260) ఉంటారని ప్రతి గోవుకు జియో ట్యాగ్ అమర్చబడి ఉంటుందని అన్నారు. గోవులకు జియో ట్యాగ్ తీసివేశారని మరణాలపై పోస్టుమార్టం జరగడం లేదంటూ తప్పుడు ప్రచారాలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని మీకు ఎటువంటి సందేహాలు ఉన్నా రికార్డ్ చూసుకోవచ్చు అని, అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే మార్గం

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజయ్‌కుమార్
- ప్రాంతీయ శిక్షణ తరగతులు ప్రారంభం



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్

యడ్లపాడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కార్మిక సమస్యల పరిష్కారానికి ఉద్యమాలే దారి చూపుతాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ అజయ్‌కుమార్ అన్నారు. పల్నాడుజిల్లా యడ్లపాడులో సీఐటీయూ రాష్ట్ర నాయకత్వ ప్రాంతీయ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభమయ్యాయి. గ్రామంలోని వీఆర్ విజ్ఞాన కేంద్రంలో జరిగిన తొలిరోజు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడు పేరుబోయిన వెంకటేశ్వర్లు సీఐటీయూ జెండాని ఆవిష్కరించగా రాష్ట్ర కార్యదర్శి ముజఫర్ అహ్మద్ పోరాట స్ఫూర్తిని అందించిన ఉద్యమ నాయకులు స్వర్గీయ పోపూరి రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే జాతీయస్థాయిలో ఉద్యమ చరిత్రలో మైలురాయిగా నిలిచిన బాలానందన్ శతజయంతి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో అజయ్‌కుమార్ మాట్లాడుతూ నాయకులు క్షేత్రస్థాయిలో కార్మికులతో మమేకమై వారి సమస్యలు గ్రహించి వాటి పరిష్కారానికి ఉద్యమబాటలో ముందుకు సాగాలన్నారు. యడ్లపాడుకి చెందిన పోరాటయోధుడు పోపూరి రామారావు చేసిన పోరాటాలను, ఆయన చూపిన పోరాట పటిమను ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ మాట్లాడుతూ ఉద్యమ స్ఫూర్తికి బాలానందన్ ఒక నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన జీవితంతో స్ఫూర్తి పొందాల్సిన అవసరం ప్రతి ఉద్యమకారుడిపై ఉందన్నారు. నాయకులు నూతలపాటి కాళిదాసు, పోపూరి సుబ్బారావులు ప్రసంగించారు. రాష్ట్ర నాయకురాలు రమాదేవి నేతృత్వంలో ఎన్టీఆర్ కృష్ణాజిల్లా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, జిల్లాల పార్టీ బాధ్యులకు వర్క్‌షాపు నిర్వహించారు. ఎస్ ఆంజనేయనాయక్ అధ్యాపకుడిగా కీలక భూమిక పోషించారు. కార్యక్రమంలో సీఐటీయూ ఎన్టీఆర్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి ఎంసీహెచ్ శ్రీనివాస్, గుంటూరుజిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, పల్నాడుజిల్లా ఉపాధ్యక్షుడు జి.విజయ్‌కుమార్, ముత్తవరపు పద్మారావు, జరుగుల శంకరరావు, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

డీ అడిక్షన్ సెంటర్‌ను సందర్శించిన ఎక్సైజ్ సూపరింటెండెంట్

నరసరావుపేట లీగల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహిస్తున్న డీ అడిక్షన్ సెంటర్‌ను శనివారం పల్నాడు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ మణికంఠ సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నవోదయం 2.0లో భాగంగా కమిటీ ఫర్ ఆల్కాహలిక్ అవేర్నెస్ అండ్ రెస్పాన్సివ్ ఎడ్యుకేషన్‌లో భాగంగా వైద్యశాలలోని డీ అడిక్షన్ సెంటర్‌ను ఆయన సందర్శించి మద్యం తాగడం వల్ల వచ్చే దుష్ప్రభావాలను వివరించారు. వైద్యశాల్లోని మానసిక వ్యాధి నిపుణుడు డాక్టర్ సతీష్‌తో వివిధ అంశాలపై చర్చించారు అక్కడ ఉన్న లిక్కర్ అడిక్టెడ్ పేషెంట్లను కలిసి వారి వివరాలను తెలుసుకొని వారికి సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎక్సైజ్ సీఐ కే సోమయ్య ఎస్‌ఐ కే మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కల్యాణం.. రథోత్సవం



కల్యాణంలో పాల్గొన్న పూజారులు, భక్తులు

నాదెండ్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాదెండ్ల గ్రామంలో భూనీలా సమేత చెన్న కేశవ స్వామి, రుక్మిణీ సత్యభామ సమేత కల్యాణం, రథోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలుత కల్యాణం నిర్వహించారు. అనంతరం దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి రథాన్ని లాగారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో గ్రామస్థులు, పూజారులు, అర్చకులు పరాంకుశం సాయి, శ్రీనివాసాచార్యులు, విజయ రామాచార్యులు, సీతారామాచార్యులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూళ్లలో ప్రతిభ కనబరిచిన అధికారులకు సత్కారం



మున్సిపల్ రెవెన్యూ అధికారి పి.సుబ్బారావును సత్కరిస్తున్న మున్సిపల్ ఆర్‌డీ, కమిషనర్, చైర్మన్

చిలకలూరిపేట ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లలో ప్రతిభ కనబరిచిన మున్సిపల్ అధికారులను శనివారం సత్కరించారు. క్రమబద్ధమైన ప్రణాళికతో రెండు దశాబ్దాలుగా వసూలు కాని మొండి బకాయిలను సైతం వసూలు చేయడంలో సఫలీకృతమైన రెవెన్యూ అధికారి పి.సుబ్బారావు, ఆర్‌ఐలు కే గిరిబాబు, అబ్దుల్ ఖాదర్‌లకు జ్ఞాపికలను మున్సిపల్ ఆర్‌డీ ఎస్ హరికృష్ణ అందజేసి సత్కరించారు. ఆరుగురు సచివాలయాల అడ్మిన్‌లకు జ్ఞాపికలను ఆర్‌డీ హరికృష్ణ, కమిషనర్ పీ శ్రీహరిబాబు, చైర్మన్ షేక్ రఫాని అందజేశారు. అధ్యక్షత వహించిన మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ గతంతో పోల్చితే అత్యధికంగా రూ.4.5 కోట్లు అదనంగా ఆస్తి పన్ను సమష్టి కృషితో వసూలు చేశారని చెప్పారు. రెవెన్యూ ఆఫీసర్ సుబ్బారావు మాట్లాడుతూ కోర్టు కేసులు ఉన్నందున విలీన గ్రామాల పన్ను బకాయిలు మినహాయించి లెక్కిస్తే ఈ ఆర్థిక సంవత్సరం పన్ను వసూళ్ల 88.5 శాతంకు చేరుకున్నట్టు చెప్పారు. అనంతరం అధిక మొత్తంలో పన్ను వసూలు చేసిన సచివాలయ రెవెన్యూ అడ్మిన్ సెక్రటరీలకు పురస్కార పత్రాలు అందచేశారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

వినుకొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన మేడికొండూరు సాయిఅవినాష్ అధ్యధిక మార్కులు సాధించి కళాశాల ప్రథమస్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్ శనివారం తెలిపారు. 168మంది హాజరుకాగా 139 మంది 77 శాతం ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు.

మోడల్ పాఠశాలల్లో..

వినుకొండటౌన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో చీకటీగలపాలెం మోడల్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ సాధించినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి శనివారం తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 124మంది పరీక్షలకు హాజరుకాగా 103మంది ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరంలో 95 మంది విద్యార్థులకు గాను 88మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు.

● **బొల్లాపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) :** ఇంటర్ ఫలితాల్లో బొల్లాపల్లి ఏపీ మోడల్ స్కూల్ నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 31 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 25 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం 80.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి తెలిపారు. మొదటి సంవత్సరంకు గాను 85 మంది పరీక్షలు రాగా 73 మంది ఉత్తీర్ణులయ్యారని, మొత్తం 85.8 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో టీ శేషారత్నం అనే విద్యార్థిని అత్యధిక మార్కులు సాధించి టాపర్‌గా నిలి చిందన్నారు. అలాగే ప్రథమ సంవత్సరంలోను ఎం పీసీలో అశ్విత అనే విద్యార్థి నియోజకవర్గ స్థాయిలోనే తృతీయ స్థానంలో నిలిచినట్టు ఆమె తెలిపారు. అలాగే బొల్లాపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయంలోను ద్వితీయ సంవత్సరంలో ఐదుగురు పరీక్షలు రాయగా నలుగురు ఉత్తీర్ణులయ్యారని, 85 శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరంలో 24 మంది పరీక్షలు రాయగా 15 మంది ఉత్తీర్ణులైనట్టు ప్రిన్సిపల్ లీలావతి తెలిపారు. మొత్తం 63 శాతం ఉత్తీర్ణత సాధించారన్నార.

● **ఈపూరు, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి):** ఇంటర్ పరీక్ష ఫలితాలలో ఈపూరు మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ సునీల్ చౌదరి తెలిపారు. ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ గ్రూపు ఎం నాగలక్ష్మీ, సౌజన్య, బాబులు అత్యధిక మార్కులు సాధించారు. అదేవిధంగా సీనియర్ ఇంటర్‌లో ఎస్‌కే వర్షిణి, బీ శివపార్వతి, నంద గోపీ అత్యధిక మార్కులు సాధించినారన్నారు. విద్యార్థులకు సౌకర్యాలు లేకపోయినప్పటికి మంచి మార్కులు సాధించారన్నారు.

● **రొంపిచర్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):** మండలంలోని రెడ్డిపాలెం ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రవినాయక్ శనివారం తెలిపారు. సీనియర్ ఎంపీసీలో శివకోటేశ్వరమ్మ, రాజేశ్వరి, సీనియర్ బైపీసీలో ఎం హారిక, సీనియర్ సీఈసీలో శివకుమార్, జూనియర్ ఎంపీసీలో నవ్యశ్రీ, బైపీసీలో శివప్రియాంక, సీఈసీలో రోహిత్ అత్యధిక మార్కులు సాధించారన్నారు. వీరిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

● **శావల్యాపురం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి):** ఇంటర్ మీడియట్ ఫలితాల్లో శావల్యాపురం హైస్కూల్ ప్లస్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో మొత్తం 20మందికి గాను 15మంది, బైపీసీలో 12మందికి గాను 10మంది ఉత్తీర్ణులయ్యారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో మొత్తం 30మందికి గాను 22మంది, బైపీసీలో 7గురికి గాను 4గురు ఉత్తీర్ణలయ్యారు. విద్యార్థులను ఎస్ఎంసీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్‌కుమార్, హెచ్ఎం విజయలక్ష్మి, స్టాఫ్ సెక్రటరీ బీవీ నాగేశ్వరరావు, లెక్చరర్‌లు అభినందించారు.

● **నూజెండ్ల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) :** ఇంటర్ విద్యార్థులు 268 మందికి 218 మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని ఉప్పలపాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల విద్యాలయంలో సీనియర్ విద్యార్థులు 37 మంది పరీక్షలకు హాజరు వంద శాతం పాసయ్యారు. జూనియర్ ఇంటర్‌లో 50 మంది విద్యార్థినులకు గాను 42 మంది ఉత్తీర్ణత సాధించగా 84 శాతం నమోదైంది. కస్తూర్బా విద్యాల యంలో సీనియర్ ఇంటర్‌లో 13 మంది హాజరు కాగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు. జూనియర్ ఇంటర్‌లో 31 మంది విద్యార్థులకు గాను 21 మంది ఉత్తీర్ణత సాధించి 68 శాతంగా నమోదైంది. ఏపీ మోడల్ స్కూల్ నందు సీనియర్ ఇంటర్‌లో 61 మందిలో 53 మంది ఉత్తీర్ణత సాధించారు. 86.8 శాతంగా నమోదైంది. జూనియర్ ఇంటర్‌లో 76 మంది పరీక్షలకు హాజరు కాగా 52 మంది ఉత్తీర్ణత సాధించగా 68.4 శాతం నమోదైంది. విద్యార్థులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

రాజకీయాల కోసం దేవుడిని వాడుకోవద్దు

- టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్



నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రాజకీయాల కోసం దేవుడిని వాడుకోవద్దని, మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తించే వారిని భక్తులు ఉపేక్షించరని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. కాంగ్రెస్, వైసీపీ ప్రభుత్వాల హయాంలో నామాలు పెట్టుకొని చైర్మన్‌గా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి గోమాతలను రాజకీయాలకు వాడుకోవడం సరైన చర్య కాదన్నారు. కులాలు, మతాలు, శవాలపై రాజకీయాలు చేయడం ఆ పార్టీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. గోవులను పూజించే హిందూ భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోశాలలో ఆవులన్నీ ఆరోగ్యంగానే ఉన్నాయని, వాటిని జియో ట్యాగ్ చేశారన్నారు. గోశాల రికార్డులను పరిశీలించకోవచ్చుని సూచించారు. వైసీపీ నాయకులు కపట నాటకాలు మానుకోకపోతే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని కొమ్మాలపాటి హెచ్చరించారు.

ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళం



ఆలయ పునర్నిర్మాణం కోసం విరాళం అందజేస్తున్న దాతలు

నరసరావుపేట రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కోటబజారు పులుపులవారి వీధిలోగల శ్రీవీరాంజనేయ సహిత శ్రీయోగాలక్ష్మీనరసింహ స్వామి ఆలయం రాతి నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆలయంలో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను శనివారం స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణం కోసం పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారాయణ దర్మపత్ని ఆదిలక్ష్మీ రూ.1,25,116, పొట్టి వీరాంజనేయులు ధర్మపత్ని రూ.లక్ష, నాళం వెంకట నారాయణ ధర్మపత్ని లక్ష్మీకుమారి రూ.25,116 విరాళంను ఎమ్మెల్యే అరవిందబాబు చేతుల మీదగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.

ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో హాక్‌థాన్



విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న కళాశాల ఎండీ షేక్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ షేక్ నజీమా, ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు తదితరులు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రంట్ ఎండ్ వెబ్ టెక్నాలజీస్ అనే అంశంపై విజయవాడ డేటా వాలీ సహకారంతో హాక్‌థాన్ వర్కుషాప్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ జీ నాగ మల్లేశ్వరరావు శనివారం తెలిపారు, మాస్టర్ ట్రైనర్ రఘువీర్ ముఖ్యఅతిధిగా హాజరై హెచ్‌టీఎంఎల్, సీఎస్ఎస్, జావా స్క్రిప్ట్ వంటి అంశాలపై పట్టు సాధిస్తే ఉద్యోగాలు పొందవచ్చునని చెప్పారు. విద్యార్థులు సొంతంగా వెబ్‌సైట్లు ఎలా తయారు చేసుకోవచ్చునో, వెబ్ అప్లికేషన్ల రూపొందించుకోవడంలో మెళకువలను వివరించారు. రెండు రోజుల వర్కుషాపు శిక్షణ పూర్తిచేసుకున్న 150 విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. వర్కుషాపులో నిర్వహించిన నమూనా ప్రాజెక్టులో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు, కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ షేక్ కరీమ్‌మొహిద్దీన్, ఎండీ షేక్ మస్తాన్ షరీఫ్, చైర్మన్ షేక్ మీరావలి, సీఎస్‌సీ విభాగాధిపతి వీ మాధవి, సీఎస్‌సీ, డీఈటీ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాభ్యాసం దైనందిన కార్యక్రమంగా ఉండాలి

- శ్రీవెంకటేశ్వర యోగా కేంద్రం ప్రధాన గురువు




యోగా సాధకులకు జ్ఞాపికలు అందజేస్తున్న ప్రాంతీయ శాఖ నిర్వాహకులు కూనిశెట్టి వెంకట జనార్ధనరావు తదితరులు

నరసరావుపేట టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): యోగాభ్యాసం దైనందిన కార్యక్రమంలో భాగంగా ఉంచుకోవాలని శ్రీవెంకటేశ్వర యోగా కేంద్రం ప్రధాన గురువు ఏ వెంకటేశ్వర గురూజీ అన్నారు. శనివారం పట్టాభిరామస్వామి ఆలయ ప్రాంగణంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో 185వ యోగా శిక్షణ ముగింపు ఆనంద మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర గురూజీ మాట్లాడుతూ యోగాభ్యాసం, దైవ, ఆధ్యాత్మిక చింతన మనిషిని సానుకూల దృక్పథం వైపు నడిపిస్తుందన్నారు. అనంతరం నరసరావుపేట ప్రాంతీయ శాఖ నిర్వాహకులు కూనిశెట్టి వెంకట జనార్ధనరావు 28 రోజుల పాటు శిక్షణకు హాజరైన అభ్యసకులకు జ్ఞాపికలు అందజేశారు. గురుదక్షిణగా యోగాలో శిక్షణ పొందిన సాధకులు రోజు కనీసం 30 నిమిషాలు యోగ చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రాంతీయ శాఖ కన్వీనర్ కూనిశెట్టి అనురాధ, సహాయ గురువు మల్లేశ్వరి, అడ్డగిరి రమేష్, సత్యనారాయణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యంగా బీజేపీ పాలన

- బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరావు



వేల్పూరులో పరిసరాలు శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

శావల్యాపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే లక్ష్యంగా దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని శావల్యాపురం బీజేపీ మండల అధ్యక్షులు గట్టుపల్లి శ్రీనివాసరావు అన్నారు. కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మండలంలోని వేల్పూరు, వెలమావారిపాలెం, బొందిలిపాలెం, మతుకుమల్లి గ్రామాలలో బీజేపీ నాయకులు శనివారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వ ఆదీనంలో నడుస్తున్న అంగనవాడీ కేంద్రాలు, జూనియర్ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలలను బీజేపీ నాయకులు సందర్శించి అక్కడి ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, సేవలను వివరించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పరిసరాలను శుభ్రం చేసి ప్రజలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు శివాది వెంకయ్య, పత్తి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.